


# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 09 ఏప్రిల్2026

4 పేజీలు





## డ్రగ్స్ కు అలవాటు పడితే

# కుటుంబంతో పాటు సమాజం నష్టపోతుంది!




- చెడు అలవాట్లు సులభంగా అలవాటు పడుతుంది.!
- మనిషి జీవితంలో విద్యార్థి దిశ చాలా కీలకమైనది.!
- పూతల పట్టు సీఐ గోపి , ఇన్స్పెక్టర్ ప్రసాద్

పూతలపట్టు ఏప్రిల్ 8 మనం న్యూస్: డ్రగ్సకుఅలవాటు పడితే కుటుంబంతో పాటు సమాజం నష్టపోతుందని చెడు అలవాట్లు సులభంగా అలవాటు పడి జీవితాన్ని సర్వనాశనం చేసుకోవద్దని లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ సూచించారు బుధవారం పూతలపట్టు మండలం కొత్తకోట సమీపనగల వేము ఇంజనీరింగ్ కళాశాల నందు డ్రగ్స్ వినియోగం పై యువతకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని సామాజిక ప్రోత్భలం వల్ల కొందరు యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులైతున్నారని అన్నారు ప్రతిరోజు వార్తాపత్రికలు చదవడం వలన మంచి నాయకులను ఆదర్శ వ్యక్తులను గురించి తెలుసుకోవడం ఎంతో అవసరం ఉందన్నారు అనంతరం పూతలపట్టు సీఐ గోపి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దిశ చాలా కీలకమైందని ఆ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువతకు ఆయన సూచించారు విద్యార్థి దశలో తల్లిదండ్రులు తమ పిల్లల బాధ్యత ఎంత జాగ్రత్తగా కంటికి రెప్పలా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు ప్రతినిత్యం యువకులను తల్లిదండ్రులుగమనించి వారిని సన్మార్గంలో నడిపించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు డ్రగ్స్ వాడకం చట్టరీత్యా నేరమని తెలిసిన కొందరు యువకులు మత్తుకు బానిసై నేరస్తులుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వారికి అవగాహన లేకుండా ఇలా చేస్తున్నారని వారి క్రమశిక్షణలో పెంచాలని సూచించారు యువతకు బంగారు భవిష్యత్తు ఉందని దానిని ముళ్ళబాటగా మార్చుకొని జీవితములో ఇబ్బందులు పడకూడదని సూచించారు అంతే కాకుండా సమాజం కూడా నష్టపోతుందని ఆయన హెచ్చరించారు అనంతరం చిత్తూర్ డ్రగ్ ఇన్స్పెక్టర్ కీర్తన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన శరీరం మనసుపై నియంత్రణ కలిగి ఉండడం అత్యంత ముఖ్యమని చెప్పారు యువతకు నియంత్రణ లేకపోతే ఆ వ్యక్తి జీవితంలో కాక సమాజాన్ని కూడా హానికరం చేపట్టడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు గంజాయి మాత్రమే కాకుండా అనేక రకాల మత్తు పదార్థాలకు వ్యసనానికి బానిసలుగా మారుతున్నారని మనసును అదుపులో ఉంచుకోవడం వలన సన్మార్గంలో జీవించడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అదే ప్రధాన మార్గం అన్నారు అనంతరం వేము ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కిలారి మాట్లాడుతూ డబ్బు ఖర్చు చేసి ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవడం బాధాకరమన్నారు క్రమశిక్షణతోనే జీవితంలో విజయాన్ని పొందవచ్చునని స్పష్టం చేశారు ప్రతి వ్యక్తి తనతో పాటు సమాజాన్ని కూడా మంచి మార్గంలో నడిపించాలని కోరుకోవడం నిజమైన వ్యక్తిత్వం అన్నారు ఎటువంటి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ బారిన పడకుండా నియంత్రణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో చిత్తూరు హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు మేము ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సుమారు 500 మందికి పైగా అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు వారితోపాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు



## నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 08,మనం న్యూస్.స్థానిక పిఆర్ గెస్ట్ హౌస్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోగా, వాటన్నింటినీ ఓపికగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారం దిశగా ఆదేశాలు జారీ చేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, సాగునీటి సమస్యలు, ఇతర వ్యక్తిగత సమస్యలపై వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఉన్నా నేరుగా కలిసి చెప్పుకోవచ్చని, సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# జర్నలిస్టుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తాం






- జర్నలిస్టుల హక్కులను
- సాధించుకుందాంమీడియా కమిషన్ కోసం పోరాడుదాం: ఆంజనేయులు





తిరుపతిటౌన్, ఏప్రిల్ 08, మనం న్యూస్:రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే హెల్త్ కార్డులు, ఇల్లు లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇవే కాకుండా చాలీచాలని వేతనంతో సమాజం కోసం శ్రమించే జర్నలిస్టులకు అన్ని ప్రయోజనాలు కలుగజేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వేదికగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తిరుపతి జిల్లా మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలలో ఫెడరేషన్ నాయకత్వాన్ని బలపరుస్తూ జర్నలిస్టులకు ముఖ్యంగా అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అలానే ఈ హెల్త్ కార్డుకు మంజూరు చేసే నిధులు కూడా ప్రభుత్వం 20 లక్షలకు పెంచాలని ఇదివరకే విజ్ఞప్తి చేశామన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు మీడియా కమిషన్ ఏర్పాటుతోనే పూర్తి హక్కుల లబ్ధి, రక్షణ ఉంటుందని ఆంజనేయులు స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తిరుపతి జిల్లా కమిటీకి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆదిమూలం శేఖర్ నుండి జిల్లా నూతన కమిటీ నాయకత్వం నియామకపు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. చెంగల్రాయులు(గాంధీ), వలిగలం గోపి, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె.మునిరాజా, సీనియర్ జర్నలిస్టులు ఆలూరు గిరిధర్, మోహన్ రావు, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.జయచంద్ర, జయప్రసాద్, కోశాధికారి బీమయ్యలను ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఎన్నిక....ఏపీ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాచేపల్లి కిరణ్, కార్యదర్శిగా ఎస్.అశోక్ రాజు, కోశాధికారిగా రమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ కొట్టే మునిరాజా వారికి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో జిల్లా నలుమూలల నుండి ఫెడరేషన్ సభ్యులు హాజరయ్యారు.



## అభివృద్ధి పనులు ప్రారంభిస్తూ సమస్యలను తెలుసుకుంటూ సాగిన పర్యటన

- మన ఊరికి మన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

వి కోట ఏప్రిల్ 8 మనం న్యూస్:పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి బుధవారం మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమం లో మండలంలోని గోనుమాకులపల్లి , కృష్ణాపురం పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఆయన పర్యటించి ఇప్పటిదాకా రూ. 2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. అందులో భాగంగా కృష్ణాపురం టోల్ గేట్ వద్ద జనసైనికులు భారీ గజమాలతో ఆయన సత్కరించి అపూర్వ స్వాగతం తెలియజేశారు. అక్కడినుంచి తొలుత గోనుమాకులపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గోనమాకుల పల్లి,కృష్ణాపురం పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గోనుమకుల పల్లె పాఠశాలలో ఆర్వో ప్లాంట్ తో పాటు, గేటు ఏర్పాటు చేయించాలని విద్యార్థులు ఎమ్మెల్యేను కోరి వినతిపత్రం అందజేశారు. బండపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘ సమావేశాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయించాలని మహిళలు ఆయనకు విజ్ఞప్తి చేశారు. తెట్టు గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయించాలని, దెబ్బతిన్న డ్రైనేజీని బాగు చేయించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆయన ఆదేశించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన గ్రామస్తులకు వివరించారు. దీంతో ప్రతి ఇంటికి శుద్ధ జలాలతో పాటు గ్రామ గ్రామానికి రోడ్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇంకా గ్రామాల్లో ఏదైనా సమస్యలు ఉంటే తప్పక వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన సిసి రోడ్లకు శిలాఫలకాలను వేసి ఆయన ప్రారంభించారు. ఇలా రెండు పంచాయతీల పరిధిలో సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు రాష్ట్ర వేర్ హౌస్ డైరెక్టర్ రంగనాథ్, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ గజేంద్ర, మండల అధ్యక్షులు రాంబాబు, కిషోర్ గౌడ, విష్ణువర్ధన్ రెడ్డి, కుట్టి , ఈశ్వర్ గౌడు, సుబ్రమణ్యం శెట్టి, గిరిబాబు, చౌడప్ప, ధీరజ్,శబరీష్, సతీష్, మురుగేష్, లక్ష్మణ్ లతో పాటు గోనమాకుల పంచాయితీ నాయకులు నేతాజీ నాయుడు వెంకటేష్, రవీంద్ర, శివ, శేషారెడ్డి సురేష్, కృష్ణాపురం పంచాయతీ నాయకులు శ్రీరాములు రెడ్డి,, ప్రకాష్, సుబ్బన్న, సురేష్, మూర్తి మరియు జనసేన నాయకులు దిలీప్ కుమార్, బాబు, నాగరాజు రెడ్డి, భాస్కర్ తదితరులున్నారు పాల్గొన్నారు.



## శ్రీ ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం

తిరుపతి(టిటిడి), ఏప్రిల్ 08, మనం న్యూస్:తిరుప తికి చెందిన పి.సతీష్ కుమార్, పి.రోజా దంపతులు బుధ వారం శ్రీ ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10 ల క్ష లు విరాళం అందించారు.ఈ మేర కు విరాళం డిడిని తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో టిటిడి ఈవో ఎం.రవిచంద్రకి దాత అంద జేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను టిటిడి ఈవో ఎం.రవిచంద్ర అభినందించారు

## శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు రూ.10లక్షలు విరాళం



తిరుపతి, ఏప్రిల్ 08, మనం న్యూస్:తిరుప తికి చెందిన శ్రీ మ తి కె.అనంతమ్మ పుట్టినరోజు సందర్భంగా, వారి కుమార్తె శార ద తన కుటుంబ సభ్యులతో కలిసి బుధ వారం శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు రూ.10 ల క్ష లు విరాళం అందించారు.ఈ మేర కు విరాళం డిడిని తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆసుప త్రిలో డైరెక్ట ర్ డా.శ్రీ నాథ్ రెడ్డికి దాత అంద జేశారు. ఈ కార్యక్రమంలో డా.భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రం ఎస్సై గా భాద్యతలు చె పట్టిన హృషికేశవ రెడ్డి



రామసముద్రం, ఏప్రిల్ 8 మనం న్యూస్ :మండల నూతన ఎస్సైగా హృషీకేశవ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రతే తమ ప్రధాన ధ్యేయమని, చట్ట అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాల నియంత్రణ మరింత సులభమవుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.



## వైద్య సిబ్బందికి జీతాలు పడలేదు

- వైద్య ఆరోగ్య ఉద్యోగుల శాపమా పాపమా --!

పూతలపట్టు ఏప్రిల్ 8 (మనం న్యూస్):వైద్య సిబ్బందికి జీతాలు పడలేదు వైద్య ఆరోగ్య ఉద్యోగుల శాపమా పాపమా అంటూ ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘము జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ బుధవారం ఆవేదన వ్యక్తపరిచారు సంబంధించిన కథల మేరకు ఆయన మాట్లాడుతూప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో పని సేయు సిబ్బంది కి 8 వ తారీకు అయినా జీతాలు పడలేదు ఇది వైద్య ఆరోగ్య ఉద్యోగుల శాపమా పాపమా అని ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘము జిల్లా అధ్యక్షులు A లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తపరచారు వైద్య ఆరోగ్య ఉద్యోగులు ఎండనక వాననక రాత్రి అనక పగులు అనక కష్టపడి ఉద్యోగాలు సేస్తున్నాము మాకు ఇంతవరకు ఎందుకు జీతాలు పడలేదు చిత్తూరు సబ్ ట్రెసరీ అధికారులు ఎందుకు సేయలేదని ఆయన ప్రజలు ధ్వజమెత్తారుజిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారికీ అయ్యి చిత్తూరు సబ్ ట్రెసరి వారి పరిధిలో ఉన్నవారికి రాలేదని ఆవేదన వ్యక్తపరచారు ఈ విషయం రేపటి లోగ జీతాలు పడక పోతే శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ద్రుష్టి కి తీసుకొని వెళ్లి తరువాత కార్యాచరణ సేస్తామని లక్ష్మీనారాయణ తెలిపారు అందరం ఇంటి బాడుగలు కిరాణా అంగడి వాళ్లకు బ్యాంకు లల్లో తీసుకున్న లోన్ లకు ఈఎంఐ కట్టలేక అధిక వడ్డీలు పడుతాయని ఆవేదన తెలిపారు వెంటనే డిస్టక్ ట్రెసరి అధికారి పరిష్కరించాలని తెలిపారు

## తిరుపతిలో పార్కింగ్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

- సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్ డిమాండ్

తిరుపతి నగరపాలక పరిధిలో అమలు చేస్తున్న పార్కింగ్ ఫీజులు పేరు తో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్ ప్రకటన లో డిమాండ్ చేశారు. ప్రస్తుతం నగరంలో అమలు చేస్తున్న పార్కింగ్ రేట్ల ప్రకారం, ఒక వాహనానికి 12 గంటల పార్కింగ్ కు రూ.100 వరకు వసూలు చేయడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. ఇది సాధారణ ప్రజలు, కార్మికులు, చిన్న వ్యాపారులకు తీవ్రమైన భారం మోపుతున్నదని తెలిపారు. రోడ్ల పక్కన వాహనాలు నిలిపిన వాహనాలకు అధిక ఫీజులు వసూలు చేయడం ప్రజలను దోచుకోవడమేనని ఆయన విమర్శించారు. పైగా కొన్ని చోట్ల స్పష్టమైన రేటు బోర్డులు లేకుండా, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే కమీషనర్ గారు స్పందించి పార్కింగ్ ప్రాంతాలను ఉచితంగా కేటాయించాలని, టెండర్ పాడిన ప్రాంతాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. నిబంధనలుకు విరుద్ధంగా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## సికె పల్లి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా వి మార్కండేయ నాయుడు బాధ్యతల స్వీకరణ

- ప్రత్యేక అధికారిని సత్కరించిన కూటమి నాయకులు



రామచంద్రపురం: మండలంలోని సికె పల్లి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా మండల విద్యాశాఖ అధికారి మార్కొండ నాయుడుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నియమించారు. ఏప్రిల్ రెండవ తేదీతో సర్పంచులు పదవీకాలం ముగియడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. బుధవారం స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ వి. మార్కండేయ నాయుడుని, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, వేసవికాలం ప్రారంభం అవడంతో ముఖ్యంగా పంచాయతీ గ్రామాలలో త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి నీటి సమస్య లేకుండా చేస్తానన్నారు. పంచాయతీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్, పంచాయతీ సెక్రటరీ శిరీష, కూటమి నాయకులు బి. కోటేశ్వర్ రెడ్డి,బి. రామకృష్ణారెడ్డి, ఎస్ ప్రభాకర్, కుప్పారెడ్డి, బాబయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఇచ్చే గౌరవం ఇదేనా?



పీలేరు ఏప్రిల్ 8 మనం న్యూస్ ఆంధ్ర రాష్ట్రం అవతరణ కోసం భాషా ప్రయోక్త రాష్ట్రాల కోసం 58 రోజులు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రతిష్టాత్మకంగా పీలేరు సంత జరిగే చోటు విగ్రహ ప్రతిష్ట చేశారు ఇప్పుడు ఆ విగ్రహం ఉన్న చోటంత చెత్తాచెదారంతో నిండిపోయింది ఆ మహానుభావుడు జయంతి వర్ధంతి లకు పేరు ప్రఖ్యాతల కోసం ఫోటోల కోసం ముందుండే ఆ సంఘ నాయకులు నేడు ఆ మహానుభావుని విగ్రహం ఏ పరిస్థితుల్లో ఉంది విగ్రహం పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా అపరిశుభ్రంగా ఉన్నాయి చెత్తాచెదారంతో నిండి ఉన్నాయా అనే చూసే నాధుడే లేడని పలు విమర్శలు వెల్లు వెతుతున్నాయి. కనీసం వెళ్లే వారైనా అక్కడ పరిస్థితులు దుస్థితులను గమనించకపోవడం పరిసరాలు చూడకపోవడం శోచనీయం. ఇదేనా ఆయన ఆంధ్ర రాష్ట్రానికి చేసిన ప్రాణ త్యాగం ఇదేనా ఆయనకు ఇచ్చే విలువ అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## నల్ల బ్రాడ్జీలతోవైద్య ఉద్యోగుల నిరసన




పూతలపట్టు ఏప్రిల్ 8 (మనం న్యూస్): వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలంటూ బుధవారం పూతలపట్టు మండలం కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు రాధా ప్రెసిడెంట్ లీలావతి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సిహెచ్సి ఎస్ అని వినోద్ కార్యదర్శి వైద్య సిబ్బంది కోమలి వైద్యాధికారి కుమార్ రాజా వెంకటేశు రావు సోమేశ్వర్ అరవింద సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు

# ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలం!






- చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఏది!
- కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీకి దరఖాస్తు స్వీకరణ---!
- డిసిసి ప్రెసిడెంట్ రమేష్ బాబు నియోజకవర్గ ఇన్చార్జ్ పూతలపట్టు ప్రభాకర్

పూతలపట్టు ఏప్రిల్ 8 (మనం న్యూస్):రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చదువుకున్న యువతి యువకులుకు నిరుద్యోగులుగా మిగిలిపోవడానికి కారణం కూటమి ప్రభుత్వమే అలాంటి ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన అవసరం ఎంతనే ఉందని డి,సి,సి, ప్రెసిడెంట్ రమేష్ బాబు తీవ్రంగా కూటమి ప్రభుత్వంపై తీవ్రంగా ద్వజమెత్తారు బుధవారం పూతలపట్టు నియోజకవర్గం కోఆర్డినేటర్ ఇన్చార్జి పూతలపట్టు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉదయం హై రోడ్డు నందుగల జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పూతలపట్టు ప్రెస్ క్లబ్ లొ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూతలపట్టు ప్రభాకర్ మాట్లాడుతూ ఈరోజు కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ పేద ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఎద్దేవాచేశారు గతంలో సిలిండర్ గ్యాస్4 వందల రూపాయలు ఉండేది ఇప్పుడు సిలిండర్ ధర ఇప్పుడు 1000 రూపాయలు పెడితే గాని దొరకని పరిస్థితి అంటూకేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి భూములు వెళ్లలేని వారికి భూమిఇల్లు వేరే వారికి ఇల్లు చదువుకున్న యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించారని ఆయన అన్నారు అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చదువుకున్న యువత యువకులు ఉద్యోగలేక ప్రైవేటు హోటల్ నందు ప్రైవేట్ కంపెనీ నందు పనిచేస్తూ బతుకుతున్నట్లు ఆయన తెలియజేశారు 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు ప్రస్తుతం ప్రభుత్వం పరిపాలన సక్రమ లేదని జీవన విధానం సరిగా లేక రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు మార్పు రావాలంటే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నన్ను శక్తుగా ఓడిస్తే తప్ప నిజమైన పేదలకు న్యాయం జరగదని ఆయన అన్నారు నిరుద్యోగ ఎస్సీ ఎస్టీ బీసీలు, మైనారిటీ బ్యాంకు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకొనిసంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ ఇంతవరకు రుణం మాటే ఊసేఎత్తలేదు అని ఆయన అన్నారు అధికారులు కూడా అధికార పార్టీకి తుత్తురుగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలియజేశారు రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసినప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్లు నిజమైన పేదలు ధైర్యంగా బతుకు వచ్చునని ఆయన అన్నారుకూటమి ప్రభుత్వం లొ దళితులపై దాడులు ఎక్కువైందని ఆయన విరుచుకుపడ్డారు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే వారిని ఆ పార్టీ నాయకుడే కాపాడుకుని తీసుకొని వెళ్ళిపోతున్నారని ఆయన ఎద్దేవ చేశారు కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ ఎస్టీ బీసీలు మైనారిటీలు ధైర్యంగా ఉండవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు గతంలో రాష్ట్రంలో వైసిపి పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి అధిక సంఖ్యలో దళితులను చంపిన సంఘటన అందరికీ తెలిసిన విషయమే వైసిపి పార్టీని దరిదాపుల చేర్చకూడదని అందుకు ఎస్సీలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పవలసిన సమయం వచ్చే 2029 ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో వైయస్ఆర్సీపీని కూటమి ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రెస్ పార్టీని జెండానుఅసెంబ్లీ వద్ద ఎగరవేయాలని ఆయన సూచించారు వైసిపి పార్టీ అరాచకాల పార్టీ ముఖ్యంగా వైసిపి పార్టీని దళితులు వేడాలనే లేదంటే డాక్టర్ సుధాకర్ వేధించి మనశ్శాంతి రాకుండా తానే చచ్చిపోయే విధంగా, మరోవైపు ఒక ఒక వ్యక్తిని చంపి ఇంటికి డోర్ డెలివరీ చేసిన సంఘటన కూడా వైసిపి పార్టీని ఇది దళితులు గుర్తుపెట్టుకో అవసరం ఎంతైనా ఉందన్నారు దళితులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించండి సంఘటన ఇవంతా మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఆయన జోష్యం చెప్పారు పూతలపట్టు నియోజకవర్గం సంబంధించి నూతన కమిటీ కోసం దరఖాస్తులు తీసుకున్నట్లు ఆయన తెలిపారు గతంలో కాంగ్రెస్ పార్టీని వీడిన సీనియర్ నాయకులంతా మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరతామంటూ వస్తున్నారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఐసి ప్రెసిడెంట్ పరదేశి తుకారాం అమృత ప్రతిభ అరుణ కుమారి డిక్కీరాయల్ పలువురు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తాం

- జర్నలిస్టుల హక్కులను సాధించుకుందాం
- మీడియా కమిషన్ కోసం పోరాడుదాం: ఆంజనేయులు






రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే హెల్త్ కార్డులు, ఇల్లు లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇవే కాకుండా చాలీచాలని వేతనంతో సమాజం కోసం శ్రమించే జర్నలిస్టులకు అన్ని ప్రయోజనాలు కలుగజేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వేదికగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తిరుపతి జిల్లా మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలలో ఫెడరేషన్ నాయకత్వాన్ని బలపరుస్తూ జర్నలిస్టులకు ముఖ్యంగా అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అలానే ఈ హెల్త్ కార్డుకు మంజూరు చేసే నిధులు కూడా ప్రభుత్వం 20 లక్షలకు పెంచాలని ఇదివరకే విజ్ఞప్తి చేశామన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు మీడియా కమిషన్ ఏర్పాటుతోనే పూర్తి హక్కుల లబ్ధి, రక్షణ ఉంటుందని ఆంజనేయులు స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తిరుపతి జిల్లా కమిటీకి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆదిమూలం శేఖర్ నుండి జిల్లా నూతన కమిటీ నాయకత్వం నియామకపు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. చెంగల్రాయులు(గాంధీ), వలిగలం గోపి, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె.మునిరాజా, సీనియర్ జర్నలిస్టులు ఆలూరు గిరిధర్, మోహన్ రావు, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.జయచంద్ర, జయప్రసాద్, కోశాధికారి బీమయ్యలను ఎన్నికయ్యారు.

**నూతన కమిటీ ఎన్నిక....**

ఏపీ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాచేపల్లి కిరణ్, కార్యదర్శిగా ఎస్.అశోక్ రాజు, కోశాధికారిగా రమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ కొట్టే మునిరాజా వారికి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో జిల్లా నలుమూలల నుండి ఫెడరేషన్ సభ్యులు హాజరయ్యారు.

# వ్యాధి నిర్ధారణలో సరికొత్త విప్లవం

- తిరుపతి బిడ్డ డాక్టర్ లావణ్య పరిశోధనలు
- తక్కువ ఖర్చుతో వేగవంతమైన వ్యాధి నిర్ధారణ పరికరాల రూపకల్పన
- మందులకు లొంగని మొండి బ్యాక్టీరియాపై అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు.
- సామాజిక సేవ మరియు విజ్ఞాన శాస్త్రాన్ని జోడించిన అరుదైన ప్రయాణం.



తిరుపతి, ఏప్రిల్ 8 మనం న్యూస్:వైద్య రంగంలో వ్యాధిని గుర్తించడం అనేది చికిత్స కంటే ముఖ్యం. ఆ విభాగంలో తిరుపతికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ లావణ్య వంజరి అద్భుత ప్రగతిని సాధిస్తున్నారు. అంటువ్యాధుల నిర్ధారణలో ఆమె చేస్తున్న పరిశోధనలు సామాన్యుడికి వైద్యం చేరువయ్యేలా చేస్తున్నాయి. కుటుంబ స్ఫూర్తితో సేవా పథం లావణ్య సేవా దృక్పథానికి పునాది ఆమె కుటుంబమే. సమాజ హితం కోరే మాజీ సైనికోద్యోగి వి. రామకృష్ణ మూర్తి కుమార్తెగా, అలాగే ప్రజా క్షేమం కోసం పాటుపడిన దివంగత సురభి నరసింహమూర్తి కోడలిగా.. వారి ఆశయాలను ఆమె తన పరిశోధనల ద్వారా కొనసాగిస్తున్నారు.

చదువు పరిశోధన ప్రస్థానము

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి సూక్ష్మజీవ శాస్త్రంలో పట్టా పొందిన ఆమె, హైదరాబాద్ లోని నిమ్స్ వైద్యశాల నుంచి డాక్టరేట్ పూర్తి చేశారు. పదేళ్లకు పైగా పరిశోధనల్లో నిమగ్నమై.. హెచ్.ఐ.వి, క్షయ, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధులపై విస్తృతమైన అధ్యయనం చేశారు. ముఖ్యంగా మందులకు లొంగని బ్యాక్టీరియా (యాంటీబయాటిక్ రెసిస్టెన్స్) వల్ల తలెత్తే ముప్పును అరికట్టేందుకు ఆమె నిరంతరం శ్రమిస్తున్నారు.అంతర్జాతీయ గుర్తింపు - పేదల కోసం ఆవిష్కరణలుప్రపంచ ప్రసిద్ధ బెల్జియం దేశపు ఫెలోషిప్ సాధించి, అక్కడ జీనోమ్ సీక్వెన్సింగ్ (జన్యు క్రమ విశ్లేషణ) పై కీలక పరిశోధనలు చేశారు. ప్రస్తుతం ఆమె వద్ద ఒక అంతర్జాతీయ పేటెంట్ ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో, వేగంగా వ్యాధి నిర్ధారణ అయ్యేలా సరికొత్త పరికరాలను ఆమె అభివృద్ధి చేస్తున్నారు.మాతృభూమిపై మమకారంప్రస్తుతం అమెరికాలో ఉంటున్నప్పటికీ, తన జ్ఞానం సొంత దేశానికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశంలోని ఒక నూతన పరిశోధనా సంస్థకు (స్టార్టప్) ఉచితంగా సలహాలు అందిస్తున్నారు. మన దేశంలో అందరికీ నాణ్యమైన వైద్యం అందాలన్నదే ఆమె లక్ష్యం. ముగింపు:

శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కేవలం ప్రయోగశాలలకే పరిమితం చేయకుండా, సామాజిక ప్రయోజనంతో ముడిపెట్టిన లావణ్య వంజరి ప్రయాణం ఎందరో యువ శాస్త్రవేత్తలకు స్ఫూర్తిదాయకం. ఆమె చేస్తున్న కృషి భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో మరిన్ని గొప్ప మార్పులకు నాంది పలకనుంది.

## గంగ జాతరలో అన్నదాన శిబిరం ఏర్పాటు చేసిన చౌడపల్లి పట్టణంలోని రెడ్డి ప్రసాద్..

చౌడేపల్లి. ఏప్రిల్ 8 మనం న్యూస్: చౌడేపల్లి గంగ జాతర సందర్భంగా అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాడు పట్టణానికి చెందిన భోజనాల రెడ్డి ప్రసాద్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి సీనియర్ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు లక్ష్మీపతి రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు చౌడేపల్లి గంగ జాతరలో ప్రతి ఏటా భోజనాల రెడ్డి ప్రసాద్ జాతరకు వచ్చే భక్తులకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది యువత ఇలాంటి సేవలు చేసి సమాజ హితం కోరాలని ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## వరసిద్దిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ కమీషనర్ చైర్మన్ జవహర్

పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 8 (మనం న్యూస్) :శ్రీ స్వయంభు వరసిద్ది వినాయక స్వామిని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషనర్ చైర్మన్ కేఎస్ జవహర్ స్వామి వారిని దర్శించుకున్నారు వీరితోపాటు ఎస్సీ కమిషనర్ సెక్రటరీ చిన్న రాముడు , ఐ.ఏ.ఎస్ కమిషన్ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## వరసిద్ధిని నిత్య అన్నదాన ట్రస్ట్ కి లక్ష విరాళం



పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 8 ( మనం న్యూస్) స్వయంభు వరసిద్ధి వినాయక స్వామికి నిత్య అన్నదాన ట్రస్ట్ కి బుధవారం దాత లక్ష రూపాయలు విరాళం అందించారు, లక్ష రూపాయలచెక్కును దాతగౌతమి కుటుంబ సభ్యులు బెంగళూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలపై దాడులను ఖండిస్తున్నాం.

- ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు




తిరుపతి ఏప్రిల్ 8 మనం న్యూస్ : సమాజంలోని సమస్యలను ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం సమాజం కోసం పనిచేసే పత్రికలపై దాడులను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తోందని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులతో కలిసి ఆంజనేయులు మాట్లాడారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పని చేయాల్సిన జర్నలిస్టులు నేడు రాజకీయ పార్టీలు, యాజమాన్యాల మధ్య నలిగిపోతున్నారని, అంతిమంగా నష్టపోయేది మాత్రం సామాన్య జర్నలిస్టులే అన్నారు. ఇందుకు నిదర్శనం ఆంధ్రజ్యోతి దినపత్రికపై జరిగిన దాడిని ఉదహరించారు. పత్రికలో గాని, బ్రాడ్ కాస్టింగ్ లో ఏదేని అభ్యంతరకర అంశాలు ప్రసారమైన, ప్రచురితమైన దానిని ఎదుర్కోవడానికి చాలా మార్గాలు ఉన్నాయని, పత్రిక యాజమాన్యం నుండి వివరణ కోరవచ్చని, కండన తెలియ చేసుకోవచ్చని, లేదా మరింత తీవ్రంగా ఆ అంశం ఉంటే కోర్టుల ద్వారా కేసు వేసి నష్టపరిహారం కోరవచ్చన్నారు. వీటన్నింటినీ కాకుండా నేరుగా పత్రికల యాజమాన్య కార్యాలయాలపై దాడులు ఎప్పటికీ, ఎవ్వరికీ సమంజసం కాదని చెప్పారు. ముఖ్యంగా ఇటువంటి దాడుల సంఘటనల కారణంగా ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన క్షేత్రస్థాయి కార్యకర్తలే కేసులలో ఇరుక్కుని బాధింపబడతారన్నారు. ఒక పత్రికను నడుపుతున్న వ్యక్తిగా ఇటువంటి దాడుల వలన ఎటువంటి నష్టం కలుగుతుందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు ఆలూరు గిరిధర్, మోహన్ రావు, ఏపీడబ్ల్యూజే ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు చెంగల్రాయులు ( గాంది ) ప్రధాన కార్యదర్శి వలిగలం గోపి, డిఎంఎసి మెంబర్ మల్లెల వాణి, ఏపీ బ్రాడ్కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు దాచేపల్లి కిరణ్ పాల్గొన్నారు.

## ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన బోజారెడ్డి రవి




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 08,మనం న్యూస్. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. తిరుపతి కామర్స్ అకాడమీ వేదికగా నూతన కార్యవర్గం బాధ్యతలు తీసుకుంది. నూతన ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్అధ్యక్షులు గా గాంధీ ప్రమాణ స్వీకారం చేయగా ఉపాధ్యక్షులు గా శ్రీకాళహస్తి మనం దిన పత్రిక ఇంచార్జి బోజారెడ్డి రవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈసీ సభ్యునిగా మనం పత్రిక నాగరాజు బాధ్యతలు స్వికరించారు

## చౌడేపల్లిలో జగజీవన్ రామ్ భవనాన్ని నిర్మిస్తాం

- పెద్దపల్లి శేఖర . మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు.



ఏప్రిల్ 8 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లి లో జగజ్జీవన్ రామ్ భవనాన్ని నిర్మించి తీరుతామని మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపల్లి శేఖర అన్నారు బుధవారం ఆయనఅన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర చౌడేపల్లి గంగా జాతరకు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు స్థానిక బిసి కాలనీ లో మాదిగ సంక్షేమ సొసైటీకి బాబు జగ్జీవన్ రామ్ కు కేటాయించిన స్థలాని పరిశీలించడం జరిగిందన్నారు భవన నిర్మాణం కొరకు కలెక్టర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా నియోజకవర్గ నాయకులుఅధ్యక్షులు వెంకటరమణఉపాధ్యకులు బాజిగం హరిబాబు సదుం రామచంద్రరొంపిచర్ల హరిఅందాలపల్లి అంజప్ప మల్లూరి హరిబాబులోకేష్ తదితరులు పాల్గొనారు.



## రోజా నోరుఅదుపులో పెట్టుకొని మాట్లాడు .

- లేనిపక్షంలో చట్ట పరమైన చర్యలు తప్పదు.
- కలప రవి హెచ్చరించారు.

పీలేరు ఏప్రిల్ 8 మనం న్యూస్: మాజీ మంత్రి రోజా ఏబీఎన్ ఛానల్ ఎండి రాధాకృష్ణను గురించి విమర్శిస్తూ రాధాకృష్ణన్ కు వత్తాసు పలుకుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి నారా లోకేష్ సతీమణి గురించి విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఒక ఆడదానివై ఉండి తోటి మహిళల గురించి సంబంధం లేని వారి సతీమణుల గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం మీ విజ్ఞతకు వదులుతున్నామని ఇంకోసారి ఉమ్మడి కూటమి ప్రభుత్వ పెద్దలపై వారి సతీమణులపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడండి లేని పక్షంలో చట్టపరమైన చర్యలకు గురికావాల్సి వస్తుందని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కలప రవి మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ జన సైనికులతో కలిసి సమావేశంలో మాట్లాడారు మీకేమైనా విమర్శలు ప్రతిమర్శలు చేయాలంటే రాష్ట్ర అభివృద్ధిపై చేయాలే తప్ప నిత్యం అక్షర రూపంలో నిజాలు రాస్తున్న రాధాకృష్ణపై విమర్శలు చేయి అంతేకానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి పవన్ కళ్యాణ్ సతీమణి నారా లోకేష్ సతీమణి పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఇంకోసారి ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తే సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తారని ఇప్పుడే మీ నోటి దూల వల్ల ఎన్నికల్లో 11 సీట్లు పరిమితం చేశారని ఇలాగే ఇంకోసారి విమర్శలు చేసేటప్పుడు ఆచితూచి మాట్లాడేది నేర్చుకోమని హితువు పలికారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గురు మోహన్ ధన శేఖర్ కార్యదర్శి రాజేష్ ప్రదాతలు మోకాటసుబ్బయ్య సూపర్ మార్కెట్ జగన్మోహన్, గాలి మహేష్, శంకర, బాలు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## పవలింపు సేవతో ముగిసిన ఉత్సవాలు

సోమల ఏప్రిల్ 8 మనం న్యూస్: పవలింపు సేవతో శ్రీరామనవమి ఉత్సవాలు ముగించినట్లు పత్ర పల్లె గ్రామస్తులు బుధవారం పేర్కొన్నారు. శ్రీరామనవమి ప్రారంభం నుంచి సోమల మండలం ఆవుల పల్లె పంచాయతీ పత్ర పల్లెలో సీతారాముల సమేత లక్ష్మణ ఆంజనేయ స్వామి వారికి ఉత్సవాలు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయదారుల ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు అభిషేక పూజలు తోపాటు హరికథ కాలక్షేపం నిర్వహించారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ముగింపు పూజలలో భాగంగా స్వామివారికి పవలింపు సేవ కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంతో ఉత్సవాలు ముగించినట్లు గ్రామస్తులు ప్రకటించారు.




## మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవోను మర్యాద పోరాటం కలిసిన



## కూటమి నాయకులు

మదనపల్లి, ఏప్రిల్ 8,మనం న్యూస్ : మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన ఆర్ఎంవో గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రాధిక గుండబత్తిని రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై వినతిపత్రం అందసారు. ఆసుపత్రిలో నూతనంగా ఈ ఎన్ టీ విభాగం మరియు డెంటల్ విభాగం ప్రారంభించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, సుఖప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరాము. అదేవిధంగా డయాలసిస్ బెడ్ల సంఖ్యను పెంచడం, అత్యవసర కేసులను వేగవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం, సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో ఆలస్యం లేకుండా రోగులకు సమయానికి సేవలు అందించాలని విజ్ఞప్తి చేసామని వారు తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతులు మరియు సిబ్బంది సమస్యలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారం సాధిస్తామని తెలియజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్ & రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, రాజంపేట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి అకుల , జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ , రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ అజ్మతుల్లా , బీజేపీ సీనియర్ నాయకులు బర్నేపల్లి రవి కుమార్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.





## చౌడేపల్లిలో ప్రతి ఏటా ఘనంగా గంగ జాతర

చౌడేపల్లి ఏప్రిల్ 8 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లిలో గంగజాతలను ఘనంగా నిర్వహించారు రాత్రి అమ్మవారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగల నిర్వహించారు కుమ్మర వీధి నుంచి కళ్యాణ గంగమ్మ ఆలయం వద్ద అమ్మవారిని తీర్చిదిద్దారు అనంతరం పట్టణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగించారు నడివీధిలో అమ్మవారిని నెలకొల్పి విశేష పూజలు నిర్వహించారు రాత్రంతా మహిళలు జాగారం నుండి పట్టణానికి నలుధిక్కుల గల గ్రామదేవతలను పిండి దీపాలతో ఆరాధించారు అంతేకాకుండా గెరిగల మహోత్సవం జరిగింది అమ్మవారిని ప్రముఖులు దర్శించుకున్నారు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి జనసేన నియోజకవర్గం కోలా సోమశేఖర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు మాదిరాజు లక్ష్మీపతి రాజులు అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో గంగ జాతర నిర్వాహకులు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు కాగా గంగ జాతర సందర్భంగా పట్టణంలో నిర్మిట్లు వెళితే విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు అక్కడక్కడ వివిధ దేవతలకు చెందిన విగ్రహాలను విద్యుత్ దీపాలతో తయారు చేశారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్ ఎస్సై చిన్న రెడ్డప్ప ల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ముఖ్యంగా వాహన ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు నిర్వాహకులు పలుచోట్ల చలువ పందిల్లు ఏర్పాటు చేశారు




## ఏపీ డబ్ల్యు జే ఎఫ్ - జిల్లా సంయుక్త కార్యదర్శిగా పాకాల కృష్ణమూర్తి.

తిరుపతి ఏప్రిల్ 8 మనం న్యూస్ : జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఏపీ డబ్ల్యు జే ఎఫ్ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఏనుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా సంయుక్త కార్యదర్శిగా పాకాల కృష్ణమూర్తి ని ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసి దృశ్యాలవాలతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆర్వోగా వ్యవహరించిన ఆదిమూలం శేఖర్, తిరుపతి జిల్లా అధ్యక్షులు జి.చెంగల్ రాయులు ( గాంధీ ) ప్రధాన కార్యదర్శి వలిగలం గోపి , ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె. మునిరాజా, సీనియర్ జర్నలిస్ట్ ఆలూరు గిరిధర్, మోహన్ రావు , పానేటి చంగల్ రాయులు, ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ కోశాధికారి శ్రీనివాసులు, పత్రిక సమన్వయ కర్త రామిశెట్టి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## నగరి మున్సిపాలిటీ 25 26 వార్డులో త్రాగునీటి సమస్యను పరిష్కరించిన నగిరి శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ గారు



చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగిరి పట్టణంలో 25 26 వార్డుల్లో సుమారు నాలుగు నెలలుగా మోటర్ రిపేర్ అయి త్రాగునీటితో ఇబ్బంది పడుతున్న ప్రజలు నగరి శాసనసభ్యులు శ్రీ గాలి భాను ప్రకాష్ గారికి ప్రజలు విన్నవించుకున్న సందర్భముగా ప్రత్యేక చొరవతో మున్సిపల్ పరిధిలో ఎక్కడ నీటి సమస్య రాకూడదని ఉద్దేశంతో మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు మున్సిపల్ శాఖ అధికారులు 25 వ వార్డులో గల రిపేరు అయినా బోర్లను పూర్తిస్థాయిలో రిపేరు చేసి సుమారు 9 వీధులకు రెండు వార్డులకు నీరు సరఫరా జరుగు లాగా బోర్లు మోటర్లు బిగించి త్రాగునీరు సరఫరా అందించారుదుపై వార్డ్ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తూ వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చేసిన శ్రీ గాలి భాను ప్రకాష్ గారికి వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుమున్సిపల్ శాఖ అధికారులు కమిషనర్ గారు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పర్యవేక్షణలో పనులు పూర్తిచేసి నీటి సమస్యలు తొలగించి ప్రజలకు మంచినీరు అందించారు

## నేడు రాళ్ళబూదుగురు పంచాయతీ ప్రైవేటు బస్టాండు వేలం పాట




శాంతిపురం మండలం ఏప్రిల్ 8 మనం న్యూస్ :శాంతిపురం మండల పరిధిలోని రాళ్ళబూదుగురు పంచాయతీ ప్రైవేటు బస్టాండు గేటు మరియు పంచాయితీ ఆదాయ వనరులకు సంబంధించిన ఏడాది పాటు వసూలు చేసుకొనుటకు నేడు వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి కే వై శివ శంకరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె వివరాలు మేరకు ఏప్రిల్ 9 వ తేదీ మధ్యానం 3 గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయం నందు వేలంపాట నిర్వహిస్తామని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొన దలచిన వారు ఉదయం 3 గంటలకు పంచాయతీ కార్యాలయంలో హాజరై డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు. వేలం పాటకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు కార్యాలయం నందు సంప్రదించ గలరని తెలిపారు.

## ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన బోజారెడ్డి రవి.




శ్రీకాళహస్తి, ఏప్రిల్ 08,మనం న్యూస్. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. తిరుపతి కామర్స్ అకాడమీ వేదికగా నూతన కార్యవర్గం బాధ్యతలు తీసుకుంది. నూతన ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్అధ్యక్షులు గా గాంధీ ప్రమాణ స్వీకారం చేయగా ఉపాధ్యక్షులు గా శ్రీకాళహస్తి మనం దిన పత్రిక ఇంచార్జి బోజారెడ్డి రవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈసీ సభ్యునిగా మనం పత్రిక నాగరాజు బాధ్యతలు స్వికరించారు.

## షికారు కాలనీ గ్రామస్తులకు జె ఎల్ జి లోన్లు పంపిణీ

- ముఖ్యఅతిథిగా మురళీమోహన్
- సింగల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి



వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 8: వెదురు కుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ షికారు కాలనీకి చెందిన తొమ్మిది గ్రూపులకు జే యల్ జి లోన్లు2250000 రూపాయలు కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్, సూచనలు మేరకు మంజూరు చేయడం జరిగినది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి సీఈఓ రమేష్ మరియు బ్యాంకు సిబ్బంది వెదురు కుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన్ మురళి సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, క్లస్టర్ కన్వీనర్ బోడి రెడ్డి వెంకటరమణారెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ జానకిరామ్ రెడ్డి, యూనిట్ కన్వీనర్ కిరణ్ యాదవ్, పచ్చికాపలం గ్రామ కమిటీ అధ్యక్షులు జయరాం రెడ్డి బూత్ కన్వీనర్లు శేషాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కర్లగట్ట పంచాయతీ లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

శాంతిపురం మండలం ఏప్రిల్ 8 మనం న్యూస్ :పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ఇతర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ.... ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సుమారు రూ 62 వేల రూపాయల చెక్కులను కర్లగట్ట పంచాయతీ లోని ఇద్దరు బాధితులకు తెలుగుదేశం పార్టీ నేతలు పంపిణీ చేశారు.బుధవారం కర్లగట్ట పంచాయతీ లోని ఇద్దరు బాధితులకు ఆరోగ్య సంరక్షణ ఇతర ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంజూరు కాబడిన చెక్కులను నాయకులు బాధిత వ్యక్తుల గ్రామాలకు వెళ్లి వారి ఇంటి వద్దనే సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పంపిణీ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కర్లగట్ట పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ గిరిధర్ మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యానికి అధిక మొత్తం చెల్లించి ఇబ్బంది పడుతుండటాన్ని చూసి ఇంటికి పెద్ద దిక్కుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం సహాయ నిధి నుంచి నిధులు విడుదల చేస్తూ అందుకుంటున్నారని చెప్పారు. ప్రజల సేవలు ఎల్లప్పుడు ముందు ఉండే తెలుగుదేశం పార్టీని ఎల్లవేళలా ప్రజలు ఆదరణ చూపాలని ఎల్లప్పుడూ ఇదే ప్రభుత్వం కొనసాగేలా చేయాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో ఇలాంటి మంచి ప్రభుత్వం ఉంటే ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు చంద్ర, రుద్రప్ప,పంచాయతీ పార్టీ అధ్యక్షులు మురుగేష్, బూత్ కన్వీనర్లు మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ పై దాడి నిముషాలలో స్పందించిన పీలేరు పోలీస్ లు



పీలేరు ఏప్రిల్ 08 మనం న్యూస్: ఆన్లైన్ లో 100 కు ఫిర్యాదు చేసిని వెంటనే నిముషాలలో స్పందించి పీలేరు పోలీసులు పీలేరు మండలం కోటిగారి పల్లి లో నివసిస్తున్న ఒంటరి మహిళ నాగరతమ్మ మీద జరిగిన దాడికి స్పందించి నిమిషాల గొడవ జరిగిన ప్రదేశం కు వెళ్లి గొడవ చేసిన కోటిగారి భాస్కర్ మరియు భాస్కర్ భార్య లీలావతి ఇరువురిని పిలిపించి విచారణ జరిపి భాదిత మహిళకు న్యాయం చేసి నీకు ఏమి అవదు మేము ఉన్నాము అంటూ భరోసా కల్పించారు ధన్యవాదములు తెలిపిన బాధిత మహిళ నాగరతమ్మపీలేరు పట్టణ పోలీసుల పై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .

## వినాయక స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండిరాకేష్



పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 8 (మనం న్యూస్)శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వేల్ఫర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండీరాకేష్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకు న్నారు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఆయన ప్రజా సమస్యలే కాదు.. పాత్రికేయుల సమస్యలను పరిష్కరిస్తూ

- ఐ న్యూస్ రిపోర్టర్ ధన శేఖర్ కు.. హృదయ పూర్వక శుభాకాంక్షలు




అతను కనిపించని సూర్యుడు ... మన అనుకుంటే అతని సూర్యకిరణాలు లాంటి చల్లని చూపులతో ప్రాణమైన ఇస్తాడు..ఆయనకీ ఎవరైనా చెడు చేయాలని చూస్తే... భగభగ మండే సూర్య కాంతితో. తన విశ్వరూపంచూపించే మరో సూర్యుడు

... అతను ఎవరికైనా మంచి చేయాలనే చూస్తాడు.. సమాజానికి కానీ, పాత్రికేయు లకగాని చెడు చేయాలని చూసే జ్యోతినీ వెలిగించేఅక్షరంతో సమాజ స్థాపనకై విలేకుల సంక్షేమానికై .... అతని ప్రయాణం అలుపెరగనిది.... అతను ఎవరో కాదు ఆయనే దామా ధనశేఖర్... ఆయన ప్రజా సమస్యలే కాదు.. పాత్రికేయుల సమస్యలను పరిష్కరిస్తూ నేడు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడుగా ఎన్నికై ఇకపై తన సేవలు మరింత విస్తృతం చేసే విధంగా కదం తొక్కుతున్న ఐ న్యూస్ రిపోర్టర్ ధన శేఖర్ కు.. హృదయ పూర్వక శుభాకాంక్షలు ఆయన పదవికి అలంకా రంకాదు పదవే ఆయనకి అలంకారం, అలాంటి ధనసేకరునికి ఇలాంటి పదవులు మరెన్నో అలంకరించాలని.. అవినీతిరహిత సమాజ స్థాపనకై కదంతొక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. .... మీ మిత్రులు..

## పార్లమెంట్ కార్యాలయం పరిశీలిస్తున్న నాయకులు



తిరుపతి ఏప్రిల్ 8 మనం న్యూస్ : స్థానిక అవిలాలలో నిర్మిస్తున్న తిరుపతి పార్లమెంటు కార్యాలయాన్ని పరిశీలిం చిన తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రేవతి టిడిపి నాయకులు కలిసి పార్లమెంట్ కార్యాలయంను పరిశీలించారు.

# వైభవంగా బీవీకే స్కూల్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలు.

- విద్యార్థుల్లో సివిల్ సర్వీసులపై ఆసక్తి పెంపొందించాలి.
- - డీఎస్పీ శ్రీరామ్ చంద్ర శ్రీనివాస్ పల్లం





తిరుపతి ఏప్రిల్ 8 మనం న్యూస్ : బీవీకే గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 25వ వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ)ను ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో బుధవారం జరిగిన ఈ వేడుకలకు అనంతపురం నుంచి విచ్చేసిన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీరామ్ చంద్ర శ్రీనివాస్ పల్లం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఈఓ అలేఖ్య, వైస్ చైర్మన్ పార్ధివ రెడ్డి, ప్రెసిడెంట్ అరుణ, పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో నైతిక విలువలు, క్రమశిక్షణ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానంతో కాకుండా వ్యక్తిత్వ వికాసంతో కూడిన సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. సమాజంలో పెరుగుతున్న నైతిక సంక్షోభాలు, పర్యావరణ సమస్యలు, ఆర్థిక సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే నాయకత్వ లక్షణాలు యువతలో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.వేగంగా మారుతున్న ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవ విలువలు కూడా సమానంగా అవసరమని ఆయన స్పష్టం చేశారు. సివిల్ సర్వీసుల్లో ప్రవేశించాలను కునే విద్యార్థులు సమాజ సమస్యలపై అవగాహన పెంపొందించుకుని ప్రజలకు సేవ చేసే దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ప్రోత్సహించారు.తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల్లో మంచి సంస్కారం, బాధ్యతాభావం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దడం ద్వారా దేశాభివృ ద్ధికి తోడ్పడవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయ న్నారు.

# మహిళలకు ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణలు చెప్పాలి


- మదనపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్





మదనపల్లి, ఏప్రిల్ 8,మనం న్యూస్ : మహిళలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ చేసిన అవమానకర వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా వుందని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ వ్యాఖ్యలను నిరసిస్తూ కడప ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడానికి కడపకు వెళ్ళిన వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, వైయస్సార్ సిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అనుమతులు లేవని, 30 యాక్ట్ అమలులో వుందని తక్షణం ఖాళీ చేయాలని ఆదేశించారు. బ్యారికేడ్లు అడ్డుపెట్టి ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్దకు వెళ్ళకుండా అడ్డుకున్నారు. కొంత సేపు వైయస్సార్ సిపి నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ అసందర్భ వ్యాఖ్యలు చేసి వైయస్సార్ సిపి అగ్ర నాయకులు, మహిళలను కించె పరిచే వ్యాఖ్యలు చేసిన ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలను అవమానించే విశ్లేషణ సభ్య సమాజం సమర్థించదని, దీనిపై పోలీసులు సమోటోగా రాధాకృష్ణపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్ సిపి శాంతియుత నిరసనలను ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన చేసే వారిపై హౌస్ అరెస్ట్, నిరసనకారులపై పోలీసులు స్వయంగా చర్యలు తీసుకోవడం, పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. జర్నలిజం ముసుగులో ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ నీచ రాజకీయాలకు సహకరిస్తున్నారని, ఇలాంటి వ్యాఖ్యలు మహిళల పట్ల పూర్తి అగౌరవాన్ని స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ తన వైఖరిని మార్చుకుని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్. రఘునాథ రెడ్డి, డిజిటల్ కో ఆర్డినేటర్ యాసిన్, జబి, శంకర్ నాయక్, షేక్ అబ్దుల్లా, సోహైల్ పాల్గొన్నారు.

### వేదాలకు పుట్టినిల్లు తిరుమల ధర్మగిరిలో


# శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞానపీఠం మహోన్నత ప్రస్థానం





తిరుమల, ఏప్రిల్ 08,మనం న్యూస్:భారతీయ సంస్కృతికి మూలాధారమైన వేద సంప్రదాయాల పరిరక్ష ణ, ప్రచారం మరియు ప్రోత్సాహంలో టీటీడీ అగ్రగామిగా నిలుస్తోంది. ఈ దిశగా తిరుమలలోని ధర్మగిరిలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞానపీఠం దేశంలోనే అత్యున్నత వేద విద్యా కేంద్రంగా వెలుగొందుతోంది.వేద విజ్ఞాన పీఠం చ రిత్ర1884 ఫిబ్రవరిలో మహంత్ ప్రయాగ్ దాస్ జీ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ వేదపాఠ శాల ప్రారంభంలో మూడు విభాగాలతో మొదలై కాలక్రమేణా వేద, ఆగమ, పౌరోహిత్యం, శాస్త్ర విద్యలను సమగ్రంగా బోధించే విశిష్ట సంస్థగా అభివృద్ధి చెందింది. 1992లో తిరుమల ధర్మగిరిలో శాశ్వతంగా స్థాపించబడిన ఈ సంస్థకు “వేద విజ్ఞానపీఠం”గా పునర్నామకరణం చేశారు.17 విభాగాల్లో వేద విద్యా బోధ న ప్రస్తుతం ఈ విజ్ఞానపీఠంలో నాలుగు ప్రధాన విభాగాల కింద మొత్తం 17 ప్రత్యేక విద్యా శాఖలు నిర్వహించబడుతున్నాయి. వేదాధ్యయనంలో 7 వేదశాఖలు, ఆగమాధ్యయనంలో 5 ఆగమాలు, స్మార్త అధ్యయనంలో 4 విభాగాలు, దివ్యప్ర బంధంలో ఆళ్వారుల 4000 పాశురాలు బోధించబడుతు న్నాయి. ఈ కోర్సులు దీర్ఘకాలికంగా నిర్వహించబడుతూ విద్యార్థులకు లోతైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తున్నాయి .ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం మొత్తం 374 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందులో వేద కోర్సుల్లో 140 మంది, ప్రబంధ-ఆగమ కోర్సుల్లో 177 మంది, స్మార్త కోర్సుల్లో 57 మంది ఉన్నారు. వీరికి బోధన అందించేందుకు 43 మంది పండితులు సేవలంది స్తున్నారు. విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధా న్య త విద్యార్థుల సంక్షేమానికి టీటీడీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. 540 మంది విద్యార్థులకు వసతి కల్పించే సామర్థ్యం ఉన్న హాస్టల్ సౌకర్యాలు, శుభ్రమైన నివాస వాతావరణం, 24 గంటల నీటి సరఫరా, వేడి నీటి సదుపాయం అందుబాటులో ఉన్నాయి. విద్యార్థుల కు పోషకాహారంతో కూడిన భోజనం అందించేందుకు ఉదయం పాలు, ఇడ్లీ, దోసె, ఉప్మా వంటి వంటకాలు, మధ్యాహ్నం అన్నం, పప్పు, కూరలు, సాంబారు, రసం, పెరుగు, సాయంత్రం పాలు, రాత్రి భోజనం అందిస్తు న్నారు. అదనంగా విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు, నిత్యావసర వస్తువులు (సబ్బులు, నూనెలు, పేస్ట్ మొదలైనవి) అందించబడుతున్నాయి. ఆరోగ్య పరిరక్షణ కోసం అశ్విని ఆసుపత్రి ద్వారా ప్రతిరోజూ వైద్య సేవలు అందించబడుతుండగా, అవసరమైతే తిరుప తిలోని స్విమ్స్, బ ర్డ్ ఆసుపత్రుల్లో కూడా ఉచిత చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల భ విష్య త్తుకు భ రోసా వేద విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని టీటీడీ ప్రత్యేక ప్రోత్సాహక పథకాలను అమలు చేస్తోంది. వేద కోర్సుల విద్యార్థుల పేరుపై రూ.3 లక్షలు, ఇతర కోర్సుల విద్యార్థులకు రూ.ఒక లక్ష డిపాజిట్ చేస్తోంది. కోర్సు పూర్తయ్యాక వడ్డీతో సహా మొత్తం అందజేసి మెరిట్ సర్టిఫికేట్ తో పాటు శ్రీవారి 10 గ్రాముల వెండి డాలర్ ప్రదానం చేస్తారు.వేదాచారాల ఆధారంగా స మ గ్ర విద్యా విధానంవిద్యార్థుల దినచర్య పూర్తిగా వేదాచారాల ఆధారంగా క్రమబద్ధంగా అమలవుతోంది. ఉదయం సంధ్యావందనం, అగ్నికార్యం నుంచి ప్రారంభమై పఠనం, బోధన, పారాయణం, క్రీడలు, రాత్రి అధ్యయనం వరకు సమగ్ర విద్యా విధానంలో కొనసాగుతోంది.పండితుల ను ఆక ర్షిస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సువేద, శాస్త్ర, ఆగమ జ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు నిర్వహించే శ్రీ వేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు దేశవ్యాప్తంగా ఉన్న పండితులను ఆకర్షిస్తోంది. ఇటీవల మార్చి 8 నుండి 13 వరకు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.టీటీడీ ఆధ్వర్యంలో ధర్మగిరితో పాటు కీసరగుట్ట, నల్గొండ, భీమవరం, కొటప్పకొండ, విజయనగరం వంటి ప్రాంతాల్లో కూడా వేద విజ్ఞానపీఠాలు విజయవంతంగా నడుస్తున్నాయి. “వేదాలకు పుట్టినిల్లు తిరుమల” అనే మహోన్నత భావాన్ని సార్థకం చేస్తూ శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞానపీఠం భారతీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించే దివ్య విద్యా కేంద్రంగా నిలుస్తోంది.

# జర్నలిస్ట్ ల ఉచిత హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి-గురుస్వామి



తిరుపతి, ఏప్రిల్ 08 మనం న్యూస్: తిరుపతి జిల్లాలోని అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు,కుటుంబ సభ్యులు ఉచిత హెల్త్ క్యాంప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిఐపి ఆర్ఓపి. గురుస్వామి శెట్టి అన్నారు. గత రెండు రోజులుగా సమాచార శాఖ తరపున నిర్వహిస్తున్న మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను జర్నలిస్టులందరూ సద్వినియోగం చేసుకోవా లని ఆయన అన్నారు తిరుపతి జిల్లాలోని అక్రిడేషన్ కలిగిన లిస్టులందరూ మీ కుటుంబ సభ్యులతో కలిసి అమర హాస్పిటల్ నందు ఈ నెల 10వ తేదీ వరకు జరిగే ఉచిత మెగా హెల్త్ క్యాంపు తరలివచ్చి వైద్య సేవలు పొందాలని ఆయన అన్నారు జర్నలిస్టుల కోసమే ప్రత్యేకంగా అమర హాస్పిటల్ లోపదవ తేదీ వరకు సేవలు అందిస్తారన్నారు . రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలో అక్రెడిటేషన్ కలిగిన పాత్రికేయులకు 7వతేది నుండి 10 వ తేదీ వరకు అమర ఆసుపత్రి, కరకంబాడి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా రెండవరోజైన బుధవారం కూడా ఉచిత హెల్త్ క్యాంప్ ను నిర్వహించడం జరిగిందన్నారు.నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉచిత హెల్త్ క్యాంప్ లో మిగిలివున్న రెండు రోజులు అనగా గురువారం శుక్రవారం లలో జిల్లాలోని అక్రెడిటెడ్ జర్నలిస్ట్ లు (ప్రస్తుతము మరియు గతంలో అక్రిడిటేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులు) కుటుంబ సభ్యులు ఉచిత హెల్త్ క్యాంప్ లో మరింత ఎక్కువమంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఉచిత హెల్త్ క్యాంప్ లో భాగంగా వివిధ రకాల రక్త పరీక్షలు, ఈ సి జి పరీక్షలు నిర్వహించడంతో పాటు గుండె, దంత, ఈ ఎన్ టి, గైనకాలజీ, ఫ్యామిలీ మెడిసిన్ వైద్యుల ద్వారా వైద్య సేవలు అందించనున్నారు.ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న ఈ ఉచిత హెల్త్ క్యాంప్ ను జిల్లాలోని జర్నలిస్ట్ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య పరీక్షలకు హాజరయ్యే జర్నలిస్టులు ఉదయం.7.00 గం.లకు ఖాళీ కడుపుతో రావాలని, అలాగే గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్ట్ లను ఏవైనా ఉంటే వాటిని కూడా తీసుకురావాలని కోరారు.